# చోరీ

శ్రీ కర్రా సంజీవరావు

యజమాని వర్తకుని యింటెలుక, గుమాస్తాయింటెలుక కొలవ దగ్గర కలిసాయి.

"అదేమిటే, అలా చిక్కిపోతున్నావు రోజురోజుకి?" అంది వర్తకుని యింటెలుక తోటిజీవిమీద సానుభూతి కనబరుస్తూ.

"ఏది! ఈ రెండంగుళాల పొట్టా నింపుకోడానికి ఒక్కబియ్యపుగింజా దొరకటంలేదు. ఇప్పటికి రెండురోజుల్నించి యింట్లో తిండిలేక, పాపం చాలా అవస్థపడుతున్నాడు మా యజమాని" అని నిట్టూర్చింది గుమాస్తా యెలుక.

"అబ్బ, ఎక్కడచూసినా యీ ఏడుపే! ధర్మాధర్మవిచక్షణ దూరంగా పోయినయ్! మనకు తిండిలేకపోతే, సాహసించాలి. స్వతంత్రించాలి" ఇదంతా చాలా సుళువైనపనిలాగు మాట్లాడింది వర్తకునియింటెలుక.

"ఈ అల్పజీవాన్ని నిలబెట్టుకోలేని నేను సాహసించేదేమిటి! అయితే నువ్విలా తెగ బలిసిపోతున్నావుకదా,—నీకు తిండెక్కడిది?" అంటూ గుమాస్తా ఎలక ప్రశ్నించింది.

"నాకేం కొదువ! మా యజమానికొట్లలో బోలెడు ధాన్యం, రాయలసీమలో, బెంగాలులో, జనం పురుగుల్లా చచ్చిపోతున్నారట. మా యజమాని దూరదృష్టికలవాడు కాబట్టి ముందుగానే జాగ్రత్తపడ్డాడు. కష్టపడకుండా కావలసినంతతిని, మిగిలింది నాపిల్లలకిస్తూ కాలక్షేపం చేస్తున్నాను!" వర్తకుని యింటెలుక గర్వంగా అంది.

"తోటిప్రాణులు ఆకలితో అటమటించిపోతుంటే, వారిశ్రమనించి కూర్చిన లాభం వ్యయం చేయటం దొంగతనం కాదూ" కోపంతో ముఖం ఎఱ్ఱబారింది గుమస్తా ఎలక్కి,

"అది వారి వ్యాపారం; పోనీలే దానికేంగాని, నిన్నుచూస్తుంటే చాలా జాలివేస్తుంది. మా యింటికి రా నీకు కావలసినంత...."

"ప్రాణం పోయినా నేనీదొంగసొమ్ము తినను" రోషంతో రెండుసార్లు తోకను క్రిందకుకొట్టింది గుమస్తా ఎలుక.

వర్తకుని ఇంటెలుక బోధపర్చింది, అది దొంగతనంకాదని; గుమస్తా ఎలుక్కి కోపం చల్లారింది. ఆకలిబాధ హెచ్చింది, ఈ క్షుద్బాధ తననోటినుంచీ 'ఉ' మనిపించింది.

రెండూ కొట్లో దూరేయి: అబ్బ, ఎంత ధాన్యం! ఎంతధనం!! గుమస్తాఎలక్కి భయంవేసింది. ఆ బస్తాల్లో తనకు మల్లె చిక్కిపోయిన ఎలుకలు ఎన్నో కనబడ్డాయి. ఆకొట్లో ఎన్నో ఎలుకలు చచ్చిపడిఉన్నాయి. కుళ్ళిపోతున్న వాటి శల్యాలు దుర్గంధం గదంతా ఆవరించింది.

"నీ కడుపునిండాతిను. ఇదంతా నువ్వే అనుభవించు, మనతోటి జీవులు ఎన్ని గింజల్లేక చచ్చిపోతున్నా మనకేం" అన్నది వ్యాపారి యెలుక.

ఆ కంపులో, ఆ చీకట్లో గుమస్తా ఎలక్కి ఏమీతోచలేదు. భయంతో వొణికిపోతూంది.

"వెళ్ళిపోదాం పా, ఇది ధాన్యరాశికాదు: స్మశానవాటిక. అల్పులమైనా మనకీ జ్ఞాపకం ఉంది. మన ధర్మానికి వ్యతిరేకంగా వెళ్ళొద్దు" అంది గుమస్తాఎలుక. వ్యాపారియెలుక మాట్లాడకుండా, గింజలు కొరుకుతుంది. దభీమని శబ్దమైంది. బలహీనమైన గుమాస్తా ఎలక స్మృతితప్పి పడిపోయింది. వ్యాపారి ఎలుక తన కన్నంలోకి దౌడుతీసింది.

"దొంగముండా! ఇతర్లు కష్టపడికూర్చింది తేరగా కూచునితింటావటే" వ్యాపారి గర్జించాడు చేతిలోని కర్రవిసూర్తూ. గుమస్తా ఎలుక అల్పజీవం అనంతంలో కలిసిపోయింది. కంపు, చీకటి మరింత హెచ్చయింది.

---

చూచుకుంటాన్లే! కాని, నీవొక్క సహాయం చెయ్యాలి....వంతులమ్మా!...."

"ఏమిటో సెలవివ్వండి....తప్పకచేస్తాను!.."

"మరి....నిజంగా?...."

"నేనూ...నీలాగే....ఒక దౌర్భాగ్యజీవిని!... నేనూ, నా కమలా చిలకా గోరువంకల్లా జీవిస్తూ వుండేవాళ్ళం. దేహం వేరేకాని, ఆత్మమాత్రం ఒకటి: కాని,....నా దౌర్భాగ్యంవల్ల కాలచక్రం నన్ను యేకాకిగాచేసింది!....కమలను కబళించింది!!..."కాస్త రుద్ధకంఠుడైనాడు.

"అయ్యో!....మీకూ....నాలాగే! ...." సానుభూతి చూపింది.

"ఇల్లాగ సానుభూతిగ అన్నవారే లేకపోయారు,....వంతులమ్మా!...."

"..............."

"ఎన్నాళ్ళు యీ దుర్భర ఏకాంతజీవితాన్ని గడపాలో?....అబ్బ!....ఈ బాధనివారణకు ఒక్క ఉపాయాన్ని చెప్పేవారే కన్పించరే! .... వంతులమ్మా! ...నీవన్నా చెప్పుదూ?.... నీకు....యెంతో కృతజ్ఞుడ్ని!...."

"అర్థంకాలేదా?....నిజం!"

"..............."

"అయ్యో, పిచ్చిదానా!....నీవు నాకు దైవమిచ్చిన దేవతవని అర్థం చేసుకోలేకపోతున్నావు! ....ఇప్పుడైనా....అర్థం...."

"..............."

"మౌనం అర్ధాంగీకారమా?—సిగ్గెందుకు.... పిచ్చి...." ఉబ్బుకువచ్చిన వుద్రేకంతో....దగ్గరకుపోయి, చేయిపట్టుకొని .... ముఖంపై ముఖం ఆనించబోయాడు.

చటుక్కున చేయి విదిలించి, అదిరిపోతూ వెనక్కివెళ్ళింది వంతులమ్మ. నోటమాట రావడం లేదు!—కళ్ళుమాత్రం కొరకొరాచూస్తున్నాయ్:

మళ్ళీ ముఖంమీదికి రాబోయాడు ఇన్స్పెక్టర్,....ఏదో ఆవేశాన్ని మాటల్ని....దొర్లిస్తూ—

"ఛా!....అవతలవుండు!.... తాకితే,....ఊ.... జాగ్రత్త!...." చండిక అయిపోయింది వంతులమ్మ!....

"నువ్వే జాగ్రత్త!....సర్టిఫికేట్ కాన్సిల్

"చాల్లే!....వెధవ .... అధికారబలంతో.... యీలాగా ఎందర్ని మానభంగం చేసావో!-ఎందర్ని బెదిరించావో!....పరువు ప్రతిష్ఠలు లేక....నీ అడుగులకు మడుగులొత్తే కొందరు వంతులమ్మల్లాగ నేనూ, అనుకొంటివా?....ఛీ!...." ఒకవైపు రోదనం, మరోవైపు క్రోధం—ఒక్కలా పని చేశాయ్?....

హుమ్మని మీదపడ్డాడు,....కసిగా! .... ఉన్మత్తంగా!!....చటుక్కున తలుపుతెరుచుకొని.... బయటపడింది వంతులమ్మ!....గొళ్ళెం వెయ్యనందుకు పశ్చాత్తాపంగా—నివ్వెరపాటుగా—అటే చూస్తూ వుండిపోయాడు ఇన్స్పెక్టర్.—

* * *

మరికొన్నినాళ్ళకే....ఆ యిన్స్పెక్టరుగారికీ, వంతులమ్మకూ—రిజిస్టర్ మ్యారేజి జరిగినట్లు-- సెంటర్ క్లాస్ వంతుళ్ళంతా చెప్పుకున్నారు.

మొదటిసంగతి .... బహుశాఖలగ .... విని, పెంచుకుంటూన్న వంతుళ్ళకు—యీ నిజమైన వార్త ఆశ్చర్యం గలిగించింది" "ఆఖరకు